

**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్‌సన్ చేత**

# మోర్మన్ యొక్క గ్రంథము యొక్క విలువైన వాగ్దానములు

బాలా సంవత్సరముల క్రితము ఒక యువ తండ్రి జీవన్మరణముల మధ్య కొట్టుమిట్టాడుచుండగా నేను ఆయన మంచము ప్రక్కన నిలుచున్నాను. అతడు నిర్లిప్తమైన భార్య మరియు ఇద్దరు పిల్లలు ప్రక్కన నిలుచున్నారు. నా చేతిని తన చేతిలోనికి తీసుకొని మరియు, అర్థించు చూపుతో అతడు ఇలా చెప్పెను, “బిషప్పు నేను మరణించబోవుచున్నానని నాకు తెలుసు. నాకలా జరిగిన తరువాత నా ఆత్మకు ఏమి జరుగుతుంది.”

నేను దైవిక నడిపింపు కొరకు ఒక నిశ్శబ్ద ప్రార్థన చేసాను మరియు ఆతని మంచము ప్రక్కన బల్లపై మూడు గ్రంథములు కలిసి ఉన్న పుస్తకమును చూసాను. నేను ఆ పుస్తకమును అందుకుని దాని పేజీలను త్రిప్పాను. ఆకస్మికంగా నేను మోర్మన్ యొక్క గ్రంథము లో అల్మా 40వ అధ్యాయము వద్ద అప్రయత్నంగానే, ఆగానని నేను కనుగొన్నాను. ఈ మాటలను నేను ఆతనికి చదివాను.

“ఇదిగో, మనుష్యులందరి యొక్క ఆత్మలు, ఈ అశాశ్వతమైన శరీరము నుండి వారు వెడలిపోయిన వెంటనే, అవును మనుష్యులందరి యొక్క ఆత్మలు, వారికి జీవమును అనుగ్రహించిన ఆ దేవుని యొద్దకు, ఇంటికి తీసుకొనిపోబడునని నాకు ఒక దేవదూత ద్వారా తెలియజేయబడెను.

“మరియు . . . నీతిమంతులైనవారి యొక్క ఆత్మలు పరదైసు అని పిలువబడిన సంతోషము యొక్క స్థితి, విశ్రాంతి యొక్క స్థితి, సమాధానము యొక్క స్థితిలోనికి చేర్చుకొనబడును. అక్కడ వారు వారి సమస్త ఇబ్బందులనుండి మరియు వారి సమస్త చింత మరియు దుఖ:ము నుండి విశ్రాంతి పొందుదురు.” (ఆల్మా 40:11–12)

నేను పునరుత్థానమును గూర్చి చదవటం కొనసాగించగా, ఆ యువకుని ముఖంలో ఒక కాంతి మరియు అతని పెదవులను ఒక నవ్వు ఆవరించింది. నేను నా దర్శనమును ముగించగా ఈ చక్కని కుటుంబమునకు వెళ్ళొస్తానని చెప్పాను.

ఆ తరువాత ఆ శ్రీమతిని మరియు పిల్లలను అంత్యక్రియల వద్ద చూసాను. ఒక యువకుడు సత్యము కోసం వేడుకొని, అతని ప్రశ్నకు జవాబును మోర్మన్ యొక్క గ్రంథము నుండి పొందిన, ఆ రాత్రిని నేను గుర్తు చేసుకుంటాను.

మనము యేసుక్రీస్తు ను దేశము యొక్క దేవునిని సేవించిన యెడల(ఈథరు 2:12) మోర్మన్ గ్రంథము నుండి సమాధానము, స్వతంత్ర్యము మరియు దీవెనలతో పాటు ఇతర విలువైన వాగ్దానములు వచ్చును.

దాని పేజీల నుండి దేవుని ఆజ్ఞలను పాటించువారికి ఎన్నటికీ అంతము కాని సంతోషము యొక్క వాగ్దానము వచ్చుచున్నది ఏలయనగా ఇదిగో, వారు ఐహికమైన మరియు ఆత్మ సంబంధమైన రెండింటి యందు అన్ని వస్తువులలో ఆశీర్వదింపబడియున్నారు. (మోషైయ 2:41).

దాని పేజీల నుండి ఆయన యొక్క ప్రశస్తమైన కుమారులు మరియు కుమార్తెలను కాపాడుటలో దేవుని

యొక్క హస్తములలో ఒక సాధనముగా అగువారికి గ్రహింప శక్యముకాని సంతోషముయొక్క వాగ్దానము వచ్చుచున్నది. (ఆల్మా 28: 8, 29: 9).

దాని పేజీల నుండి చెదరగొట్టబడిన ఇశ్రాయేలీయులు ఏకము చేయబడుదురని వాగ్దానము వచ్చుచున్నది—ఆ పనిలోనే మనము ప్రపంచ వ్యాప్తముగా మన గొప్ప మిషనరీ ప్రయత్నములలో లీనమైయున్నాము( 3 నీఫై 16, 21–22 చూడుము).

దాని పేజీల నుండి మనము యేసు క్రీస్తు యొక్క పరిశుద్ధ నామమున తండ్రికి ప్రార్థన చేసిన యెడల మన కుటుంబములు దీవించబడునని వాగ్దానము వచ్చుచున్నది (3 నీఫై 18:21 చూడుము).

దీని పేజీలను చదువుట నుండి మీ జీవితములలోనికి మరియు మీ గృహములలోనికి మరింత అధికముగా ప్రభువు యొక్క ఆత్మ వచ్చునని, ఆయన ఆజ్ఞలకు విధేయతతో నడుచుటకు బలపరచబడిన గట్టి నిర్ణయము, మరియు దేవుని కుమారుని సజీవ వాస్తవికతను గూర్చి మరింత బలమైన సాక్ష్యము వచ్చునను ప్రవచనాత్మక వాగ్దానముయొక్క నెరవేర్పు కలుగును.[1]

మోర్మన్ యొక్క గ్రంథము యొక్క పేజీల నుండి మొరొనై వాగ్దానములు వచ్చును అది ప్రార్థన ద్వారా మరియు నిజమైన ఉద్దేశ్యముతో, మరియు క్రీస్తునందు విశ్వాసము ద్వారా, ఈ వాగ్దానముల యొక్క సత్యమును పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా (మొరోనై 10:4–5) మనము తెలుసుకొనగలము.

ఇతర కడవరి దినముల ప్రవక్తలతో కలిసి, మోర్మన్ యొక్క గ్రంథము ఈ భూమిపైన అన్ని పుస్తకములకంటే అత్యంత సరియైన గ్రంథమని మరియు యేసు క్రీస్తు యొక్క మరియొక నిబంధనయని నేను సాక్ష్యమిచ్చుచున్నాను.[2] దాని సందేశము భూమియంతయూ వ్యాపించి దానిని చదువు వారిని సత్యము యొక్క జ్ఞానమునకు తెచ్చును. మోర్మన్ యొక్క గ్రంథము జీవితములను మార్చుననునది నా సాక్ష్యము. మనలో ప్రతి ఒక్కరమూ దానిని చదువుదుముగాక మరియు మరలా చదువుదుము గాక. మరియు దాని యొక్క విలువైన వాగ్దానములను గూర్చిన మన సాక్ష్యములను సంతోషముతో దేవుని పిల్లలందరికీ పంచుదుముగాక.

**వివరణలు**

1. గార్డన్ బి. హింక్లీ కదిలింపజేయు మరియు నిజమైన ఒక సాక్ష్యము, లియహోనా ఆగస్టు 2005, 6.
2. *సంఘము యొక్క అధ్యక్షుల బోధనలు: జోసఫ్ స్మిత్* (2007), 64.

## ఈ సందేశమునుండి బోధనలు

లేఖనములలో మనుష్య కుటుంబమునకు ఎదురుపడు ప్రతీ సంశయమునూ మరియూ ప్రతీ సమస్యనూ మరియూ గందరగోళమునూ తీర్చగల సత్యము యొక్క నియమములను మనము కనుగొందుము. (*బోధించుట మించిన పిలుపు లేదు* [1991] , 51). కుటుంబముతో మీరు అధ్యక్షుడు మాన్‌సన్‌యొక్క సందేశమును పంచగా, ఆయన మోర్మన్ యొక్క గ్రంథము గుర్తించిన విలువైన వాగ్దానములను వినమని వారిని ఆహ్వానించుము. మీకు మోర్మన్ యొక్క గ్రంథము అర్థవంతముగానుండిన ఒక వాగ్దానమును మీరు పంచవచ్చును.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. యుఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. Translation of *First Presidency Message, October 2011*. అక్టోబరు 2011 ప్రథమ అధ్యక్షత్వ సందేశము యొక్క అనువాదము. Telugu 09770 421

# మనము సందేహపడకుండిన యెడల

*ఈ ముఖ్యమైన దానిని అధ్యయనము చేయుము, తగిన విధముగా మీరు దర్శించి సహోదరీలతో చర్చించుము. మీ సహోదరీలను బలపరచునట్లుగా సహాయపడుటకు మరియు ఉపశమన సమాజమును మీ జీవితములో ఉత్సాహిక భాగముగా చేయుటకు ప్రశ్నలను ఉపయోగించుము.*

**విశ్వాసము • కుటుంబము • ఉపశమనము**

మోర్మన్ యొక్క గ్రంథము గ్రంథములో చాలా సాహసవంతులైన, ధైర్యముగల, మరియు బలమైన మరియు మాదిరికరమైన యువకులను గూర్చి మనము చదువుదుము. అవును వారు సత్యము మరియు నిగ్రహము యొక్క మనుష్యులైయుండిరి. ఏలయనగా వారు దేవుని యొక్క ఆజ్ఞలను పాటించుటకు మరియు ఆయన యెదుట యదార్ధముగా నడుచుటకు బోధింపబడియుండిరి( అల్మా 53: 21). ఈ విశ్వాసులైన యువకులు వారి మాదిరులు మరియు బోధకులైన తల్లులకు అభినందనలు చెల్లించిరి.

(ఆ హీలమన్ యొక్క తల్లులు యుద్ధవీరులు జీవించిన కాలము మన సమయము వంటిది కాదు. వారి పరిస్థితులు కష్టతరమైనవి మరియు ప్రమాదకరమైనవి, మరియు ఆ యువకులు వారి శారీరక మరియు ఆత్మీయ స్వేచ్ఛను కాపాడుకొనుటకు పిలుపునివ్వబడిరి. నేడు మనము నివసించు లోకములో మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోనూ, అధికారులతోనూ, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోనూ ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోనూ పోరాడుచున్నాము. (ఎఫెసీయులకు 6:12).

ఈ సవాళ్ళతో కూడిన సమయములు హీలమన్ యొక్క యుద్ధవీరు లకు తెలిసిన సత్యమును బోధించగల బలమైన మరియు మాదికరమైన తల్లిదండ్రుల కొరకు పిలుపునిచ్చుచున్నవి. వారు సందేహించని యెడల దేవుడు వారిని విడిపించును (అల్మా 56: 47). ఈ సత్యమును నేడు బోధించుట మరియు మాదిరికరముగా నుండుటకు జాగరూకత అవసరము. అయినప్పటికీ, మనము భయపడనవసరము లేదు. మనము ఎవరమో మరియు దేవుడు ఎవరో మరియు మనము ఆయనతో నిబంధనలు చేసియున్నామని మనము ఎరిగియున్నప్పుడు మనము ఈ యుద్ధవీరులు తల్లుల వలె మంచి కొరకు గొప్ప ప్రభావమును కలిగియుందుము..

హీలమన్ యొక్క 2060 మంది యుద్ధవీరులు ప్రతీ ఒక్కరూ ఒక తల్లిచేత ప్రభావితము చేయబడ్డారు. కానీ ఈ తల్లులు ఒంటరిగా ఈ పనిని చేయలేదు. నీతిగల పురుషులు మరియు స్త్రీలతో కలిసి, ఈ తల్లులు నిబంధనల యొక్క శక్తిని బోధించుటకు వారి విశ్వాసమును మరియు మాదిరిని జతచేసి యుండిరి. ఆ కాలపు యువత వారి తల్లిదండ్రులు యుద్ధములో పాల్గొనకుండుటకు వారు చేసిన నిబంధనను అర్ధము చేసుకొనిరి. అది అసాధ్యముగా కనిపించినప్పుడు కూడా ఒక ప్రేమగల పరలోక తండ్రి ఈ తల్లిదండ్రులు వారి నిబంధనను నిలుపుకొనుటకు మరియు వారి స్వేచ్ఛను కాపాడుకొనుటకు మార్గమును తెరిచిరి.(అల్మా 56:5–9 చూడుము). మనము ఈ విధముగానే నిబంధనలను పాటించవలెను. పిల్లలు, మరియు యువత మన స్వంత పిల్లలు మరియు మన వార్డులలో, బ్రాంచిలలో, చుట్టుప్రక్కల మరియు సమాజములలో నున్న పిల్లలునిబంధనను పాటించుటను అర్ధము చేసుకొందురు మరియు మద్దతు నిచ్చెదరు.

మనము మన నిబంధనలను గౌరవించినప్పుడు, పరలోక తండ్రి మనకొరకు మార్గమును సిద్ధపరచగలరు. మనము మన నిబంధనలను ఖచ్చితత్వముతో పాటించవలెను. ఉదాహరణకు మనము ప్రార్ధన చేయుటలో, లేఖనములను చదువుటలో ఒక ఉపయోగించదగిన దేవాలయపు సిఫార్సును కలిగియుండటంలో, గౌరవకరముగా వస్త్రములు ధరించుటలో మరియు సబ్బాతును ఆచరించుటలో మనము

ఖచ్చితముగా నుండవలెను. మనమిలా చేయడంవలన మన పిల్లలు మా తల్లులు దానినెరెగుదురని మేము సందేహించము అని మన పిల్లలు తెలుసుకొందురు మరియు చెప్పగలుగుతారు.

వారి బలము ప్రభువు యొక్క ప్రాయశ్చిత్తము నుండి వచ్చునని గుర్తించు కడవరి దిన పరిశుద్ధ స్త్రీలు కష్టమైన మరియు నిరాశాకరమైన సమయములలో నిరీక్షణను కోల్పోరు. ఏలయనగా ఒక దినమున మనము ఈ ఉదయించుచున్న తరమును గూర్చి అంత గొప్ప ధైర్యమును నేనెన్నడును చూడలేదు. ఎవ్వరి మధ్యనూ చూడలేదు.(ఆల్మా 56: 45) అని ఒక దినమున చెప్పులాగున నిబంధనలను పాటించువారిగా మనము మన పిల్లలను మరియు యువకులను పోషించుటలో మరియు కాపాడుటలో మరియు బలముగా నిలచునట్లు చేయుటలో మనము అద్భుతమైన పాత్రను పోషించగలము.

జూలీ బి. బెక్, ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు.

## లేఖనములనుండి

ఆల్మా 53:56–58

### నేనేమి చేయగలను?

1. ఉదయిస్తున్న తరాన్ని ప్రభావితము చేయుటకు వారు కలిగియున్న శక్తిని గుర్తించి దానిపై పనిచేయుటకు నేను నా సహోదరీలకు ఏవిధంగా సహాయము చేయగలను?
2. నేను నేడు ఎదుర్కొను సవాళ్ళకు జవాబిచ్చుటకు మోర్మన్ యొక్క గ్రంథము లో ఏ ప్రేరణను కనుగొందును?

మరింత సమాచారం కోసం www.reliefsociety.lds.org చూడుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులూ కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10.అనువాద ఆమోదము: 6/10. Translation of *Visiting Teaching Message, October 2011*. అక్టోబరు 2011, దర్శించి బోధించు సందేశము యొక్క అనువాదము. Telugu 09770 421